SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 28 ఏప్రిల్ 2022

ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు కూడా 6 శాతం వడ్డీతో పరిహారం ఇవ్వాలి



★ సీబీఐ దత్తపుత్రుడు పాలన చేస్తున్నాడా? వడ్డీ వ్యాపారం చేస్తున్నాడా?

★ రైతుల నుంచి నీటి తీరువాను వడ్డీ విధించి వసూలు చేస్తున్నారు

★ ప్రభుత్వ తీరుపై జనసేన పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ మండిపాటు

గిట్టుబాటు ధరలు రాక... పండిన పంట చేతికొస్తుందో లేదో అర్థం కాని పరిస్థితుల్లో రైతులు కొట్టుమిట్టాడుతున్న సమయంలో నీటి తీరువా వసూలు విషయంలో వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం అప్రజాస్వామికంగా ఉందని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ అన్నారు. 2018 నుంచి నీటి తీరువా లెక్కగట్టి 6 శాతం వడ్డీతో రైతుల నుంచి వసూలు చేయడం, కట్టకపోతే రైతు భరోసా ఇవ్వం, భవిష్యత్తులో పంట నష్ట పరిహారానికి అనర్హులను చేస్తామని బెదిరించడాన్ని పరిపాలన అనాలా? అని ఒక ప్రకటనలో నిలదీశారు. అసలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సిబిఐ దత్తపుత్రుడు జగన్ రెడ్డి పాలన చేస్తున్నాడా? వడ్డీ వ్యాపారం చేస్తున్నాడా? గత నెలలో ఆస్తి పన్ను కట్టకపోతే ఇళ్లకు తాళాలు వేశారు. ఇంట్లో సామాను తీసుకుపోతామని బ్యానర్లు కట్టి ట్రాక్టర్లు తిప్పారు. ఇప్పుడు రైతుల మీద పడ్డారు. నీటి పన్ను పేరుతో వేధింపులకు దిగుతున్నారు. పంట కాలువల నిర్వహణకు... కనీసం పూడిక తీతకు వైసీపీ ప్రభుత్వం పైసా కూడా ఖర్చుపెట్టలేదు. స్థానికంగా రైతులే ఆ పనులు చేసుకొంటున్నారు. గ్రామాలవారీగా నీటి పన్ను వసూలు టార్గెట్ పెట్టి మరీ వసూలు చేస్తున్నారు. ప్రకాశం జిల్లా అన్నసముద్రం అనే చిన్న గ్రామానికి రూ.29 లక్షల నీటి పన్ను వసూలు టార్గెట్ పెట్టారు అంటే రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని కోట్ల రూపాయలు వడ్డీతో సహా రాబట్టాలనుకొంటున్నారో ప్రభుత్వం చెప్పాలి.

* రూ.7లక్షల పరిహారాన్ని 6శాతం వడ్డీతో చెల్లించాలి

రైతుల నుంచి ధాన్యం సేకరించిన మూడు రోజుల్లో ఖాతాలో డబ్బులు వేస్తామని ఊరూరా చెప్పిన సిబిఐ దత్తపుత్రుడు వారాలు, నెలలు గడిచినా డబ్బులు చెల్లించడం లేదు. నీటి తీరువాకు వడ్డీ విధిస్తున్న ఈ పాలకులు– రైతులకు ఇవ్వాల్సిన మొత్తానికీ వడ్డీ లెక్కగట్టి చెల్లించాలి. ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు రావాల్సిన రూ.7 లక్షల పరిహారాన్ని కూడా 6 శాతం వడ్డీతో ప్రణాళిక లేకుండా, రైతులపట్ల కనీస బాధ్యత లేకుండా నిర్ణయాలు తీసుకొంటున్నారు. ఈ పాలన వైఫల్యం వల్లే 2019 నుంచి ఇప్పటి వరకూ 3 వేల మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వీరిని ఆదుకొనే ఉద్దేశం లేని ఈ ప్రభుత్వం వసూళ్లు మాత్రం వడ్డీతో సహా చేస్తోందని మండిపడ్డారు. వడ్డీ వ్యాపారం విడిచిపెట్టి పరిపాలన చేయాలని వైసీపీ ప్రభుత్వానికి శ్రీ నాదెండ్ల మనోహర్ సూచించారు.

జనసేనాని స్ఫూర్తితో

SRI TV శతఘ్ని న్యూస్

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు అండగా ఉండేందుకు ప్రతి కుటుంబానికి ఒక లక్ష ఆర్థికసాయమందించనున్నారు. దానికి 5 కోట్ల విరాళం కూడా ప్రకటించడం జరిగింది. ఈ మహాయజ్ఞం లో మేము సైతం పాలుపంచుకునేలా శతఘ్ని న్యూస్ ప్రకటనల పై వచ్చే ఒక నెల ఆదాయం మొత్తం జనసేన పార్టీకి విరాళంగా ఇవ్వడం జరుగుతుంది

ప్రకటనల కొరకు సంప్రదించండి శతఘ్ని న్యూస్: 9440176789

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 28 ఏప్రిల్ 2022



యాక్సిడెంట్ అయిన జనసైనికునికి మనోధైర్యాన్నిచ్చిన జనసేన

శతఘ్ని న్యూస్: పుంగనూరు, జనసేన పార్టీ పుంగనూరు నియోజకవర్గ జనసేన కార్యకర్త చైతన్య చిత్తూరు కొత్తపల్లి వద్ద గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు వారి కుటుంబ సభ్యులను జనసేన పార్టీ పిఏసి సభ్యులు చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్ మరియు కార్యదర్శి పగడాల రమణ పరామర్శించి జనసేన పార్టీ యూ.ఎస్.ఏ ఎన్నారై తరుపున శ్రీమతి రంగిశెట్టి శైలజ, అనిశెట్టి స్వామి మరియు వారి మిత్ర బృందం తరుపున ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు అమర్ నారాయణ, మండల అధ్యక్షుడు విరూపాక్షి, మరియు జనసేన నాయకులు నరేష్, హరి నాయక్, చంద్ర, శీన, మురళి, బాలాజీ నాయక్, టీవీ.రమణ, జగదీష్, చౌడప్ప, మరియు జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గాయపడ్డ కుటుంబాలకు ఎన్.ఆర్.ఐ జనసేన ఆర్థిక సహాయం

శతఘ్ని న్యూస్: మదనపల్లె, మార్చి నెలలో చిత్తూరు జిల్లాలో ప్రమాదవశాత్తు గాయపడ్డ కుటుంబాలకు అమెరికా ఎన్.ఆర్.ఐ జనసేన లక్షా యాభై వేల 150000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఎన్. ఆర్. ఐ జనసేన అందించిన చెక్కులను బాధిత కుటుంబాలకు చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ అందజేసారు. అనంతరం పసుపులేటి హరి ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి సహకరించిన శ్రీమతి రంగిశెట్టి శైలజ, అనిశెట్టి స్వామి, వారి మిత్ర బృందానికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

జనసేన పార్టీ మదనపల్లె నియోజగవర్గ జనసేన కార్యకర్త కంభం మధు మార్చి నెలలో జరిగిన చిత్తూరు కొత్తపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా పసుపులేటి హరి ప్రసాద్ మరియు రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామ్ దాస్ చౌదరి పరామర్శించి.. అమెరికా ఎన్.ఆర్.ఐ జనసేన తరుపున శ్రీమతి రంగిశెట్టి శైలజ, అనిశెట్టి స్వామి మరియు వారి మిత్ర బృందం తరుపున, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం ఆర్థిక సహాయం అందించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు జంగాల శివరాం, శ్రీమతి దారం అనిత, రాయల దక్షిణకోస్తా పార్లమెంటరీ కమిటీ సభ్యులు మై ఫోర్స్ మహేష్, రాష్ట్ర చేనేత విభాగం కమిటీ సభ్యులు అడపా సురేంద్ర, జిల్లా సంయుక్త కార్యదర్శి గజ్జెల రెడ్డెప్ప, మదనపల్లె పట్టణ పట్టణ కమిటీ సభ్యులు, వీర మహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

తిరుపతి రుయా ఆసుపత్రి రాష్ట్రానికే తలమానికం – కానీ అక్కడ జరుగుతున్న సంఘటనలు మాత్రం దురదృష్టకరం: జనసేన

రుయా హాస్పిటల్ లా...లేక వైసిపి హాస్పిటల్ లా...?

శతఘ్ని న్యూస్: తిరుపతి, బుధవారం స్థానికి తిరుపతి ప్రెస్ క్లబ్ నందు మీడియా సమావేశంలో కిరణ్ రాయల్ జనసేన తిరుపతి అసెంబ్లీ ఇన్చార్జి మాట్లాడుతూ.. రుయాలో వేసిన ప్రతి టెండర్ వైసిపి నేతలు హస్తగతం చేసుకున్నారు, ఒక చిన్న బిడ్డ చనిపోతే అక్కడ అంబులెన్స్ మాఫియా అరాచకం సృష్టించారు, ఆ బాలుడు తండ్రిని డిమాండ్ చేసిన 20 వేల రూపాయల్లో ఎంతమందికి వాటాలు వెళ్తున్నాయి, ఇందులో వైసిపి నేతలు హస్తం ఉందా..? తిరుపతిలోని కార్పొరేటర్లు 50 రూపాయల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు, నిన్న జరిగిన ఘటనలో దళిత సామాజిక వర్గనికి చెందిన అధికారిని సస్పెండ్ చేశారు, అదే వైసిపి సామాజిక వర్గానికి చెందిన వారిపై చర్యలు తీసుకోగలరా...? గతంలో రుయా ఆస్పత్రిలో ఆక్సిజన్ లేక చేనిపోతే వైసిపి నేతలు చెప్పిన వారికి మాత్రమే నష్టపరిహారం ఇచ్చారు, చెలివెంద్రం ప్రారంభోత్సవానికి మంత్రులు, ఎమ్మెల్యే లు వెళ్లారు, రుయా లో మీ అవినీతి కారణంగా దురదృష్ట సంఘటన జరిగితే అక్కడికి వచ్చే నాధుడే లేడు, వైద్య శాఖ మంత్రి కి ఐటీ శాఖ మంత్రి ఇచ్చి ఉంటే బాగుండేది, ఆమె సోషల్ మీడియాలో తప్ప పరోక్షంగా పని చేయరు కనుక, తిరుపతి మెటర్నిటీ ఆసుపత్రిలో దొంగలు ఎక్కువైయ్యారు, అక్కడ ఆడ బిడ్డ పుడితే ఒక రేటు, మోగ బిడ్డ పుడితే ఒక రేటు అక్కడ సిబ్బందికి ఇవ్వాలి, తిరుపతి రుయా ఆసుపత్రిలో ఒపి తీసుకొని వెళ్తే, డెత్ సర్టిఫికెట్ తో బయటకు వస్తున్నారు. తిరుపతి రుయా వైద్యులు, వారి సొంత ప్రైవేట్ ఆసుపత్రులకు రోగులను పంపిస్తూ దోచుకుంటున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.
పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి మాట్లాడుతూ.. రుయా ఘటన దురదృష్టకరం, అంబులెన్స్ మాఫియా వెనుక రాజకీయ నాయకులు ఉన్నారు, సంబంధం లేని అధికారిని సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారు, నిర్దేశించిన ధరలు ఎందుకు నిర్ణయించడం లేదు, ఎవరెవరికి ఎంతేత కమిషన్ వెళ్తోంది అని అన్నారు.
రాజేష్ యాదవ్ మాట్లాడుతూ.. ధర్మసుపత్రిలో ధర్మము లేదు, అడుగడుగునా చేతివాటం చూపిస్తున్నారు, ఒక రోగి ఆరోగ్యం బాగాలేక, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళలేక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే అక్కడ కార్పొరేట్ ఆసుపత్రి తరహాలో దోపిడి చేస్తున్నారు ఇలాంటి సంఘటనలను జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.
ఈ మీడియా సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మధు బాబు, బాబ్జి, సుమన్ బాబు, హేమ కుమార్, రాజేష్ లు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 28 ఏప్రిల్ 2022

16 నెలలు జైలులో ఉంటే అతన్ని ఖైదీ అంటారా ముఖ్యమంత్రి అంటారా..?: శివదత్ బోడపాటి

శతఘ్ని న్యూస్: రాష్ట్ర రాజకీయ చరిత్రలో మొట్టమొదటిసారిగా రాజ్యాంగ వ్యవస్థలో కాపులకు రిజర్వేషన్ కల్పిస్తాం అని చెప్పిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కులాన్ని తాకట్టు పెట్టినట్టా.. లేక కులం కార్డు పెట్టుకొని ఒక ఖైదీ కాళ్లు పట్టుకొని మంత్రి పదవులు తెచ్చుకున్న మీరు కాపు కులాన్ని తాకట్టు పెట్టినట్టా?.. రైతాంగాన్ని గాలికి వదిలేసిన మీది ఒక పరిపాలన అంటారా?.. అని పాయకరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివదత్ బోడపాటి వైసీపీ ప్రభుత్వాన్ని బలంగా ప్రశ్నించారు.

శ్రీ పోలేరమ్మ తల్లి తిరునాళ్ళలో గాదె వెంకటేశ్వరరావు

శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట నియోజకవర్గం, గణపవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పోలేరమ్మ తల్లి తిరునాళ్ళలో పాల్గొన్న గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అమ్మవారి దర్శనం చేసుకొని పార్టీ వారు ఏర్పాటు చేసిన భారీ విద్యుత్ ప్రభను తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అడపా మాణిక్యాల రావు, రాజా రమేష్, తోట నరసయ్య, సతీష్, దాసరి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు, వీరమహిళలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా ఇచ్చిన అనంతసాగరం జనసేన

శతఘ్ని న్యూస్: అనంతసాగరం మండలం పడమటి కంభంపాడు పడమటి ఖమ్మంపాడు పంచాయతీలోని అనంతసాగరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ మహబూబ్ మస్తాన్ ఆధ్వర్యంలో 15 పేద ముస్లిం కుటుంబాలకు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ తోఫా (కానుక) నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు షేక్ మస్తాన్ మరియు అనంతసాగరం మండల ప్రధాన కార్యదర్శి షేక్ సైఫుల్లా, మండల కార్యదర్శులు గంగుల పెంచల రావు, హరీష్ పాల్గొనడం జరిగింది.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు: జనసేన వీర మహిళల ధర్నా

శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అమలాపురం జనసేన పార్టీ వీర మహిళలు నల్లవంతెన వద్ద గల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా వైసీపీ మంత్రులు పవన్ కళ్యాణ్ ను విమర్శిస్తున్నారని రాష్ట్రంలో మూడు వేల మంది పైగా కౌలు రైతులు అప్పులపాలై మరణిస్తే వారికి అండగా నిలిచిన పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్న వైసీపీ మంత్రులు దాడిశెట్టి రాజా, గుడివాడ అమర్నాథ్, అంబటి రాంబాబు, కొట్టు సత్యనారాయణ, తదితరులు జనసేన అధినేత పై అవాకులు చవాకులు ఆపకపోతే తీవ్ర పరిణామాలుంటాయని వీర మహిళలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు చిక్కం సుధారాణి కౌన్సిలర్లు గండి హరిక, పిండి అమరావతి, వీర మహిళలు తాళ్ళ నరసాయమ్మ, నాగులపల్లి శేష వేణి, ముత్యాల మణి, గోళ్ళ కమల, నార్ని అమ్మాజీ, దోనిపాటి వెంకట లక్ష్మి, పుష్పాంజలి తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన పోలిశెట్టి చంద్రశేఖర్

శతఘ్ని న్యూస్: రామచంద్రపురం, గంగవరం మండలం సుందర పల్లి గ్రామం తాడాల తిరుపతి రాయుడు(సన్ ఆఫ్ నరసింగ రాయుడు)గారు ఇటీవల స్వర్గస్తులైనారు. బుధవారం రామచంద్రపురం నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించడం జరిగింది. గంగవరం మండలం దంగేరు గ్రామం మేడిశెట్టి వీరభద్రం ఇటీవల స్వర్గస్తులైనారు. రామచంద్రపురం నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించడం జరిగింది. వారి వెంట కుడుపూరు దంగేరు గ్రామాల జనసేన పార్టీ ఎంపిటిసి నందికోళ్ళ వీరవెంకట నాగేంద్ర, మేడిశెట్టి సూరిబాబు, రాంబాబు నాయుడు, గురుమెళ్ళ వంశీ తదితర జనసైనికులు వెళ్లి పరామర్శించడం జరిగింది.

మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేసిన జనసేన

శతఘ్ని న్యూస్: కొండపల్లి మున్సిపాలిటి, గత కొంతకాలంగా కొండపల్లి మున్సిపాలిటి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పై మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందించిన జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గం ఇన్చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహనరావు(గాంధీ). ఈ వేసవిలో మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య గురించి ప్రస్తావించి, ముఖ్యంగా పుట్లమ్మ గట్టు, అడవి క్వారీ, కొత్తగేట్, ఇబ్రహీంపట్నం శివారు ప్రాంతాల్లో సమస్య ఎక్కువ ఉంది అని సమస్య వెంటనే తీర్చాలని అప్పటివరకు వాటర్ ట్యాంకులను పంపాలని కోరారు, డ్రైనేజీ సమస్య ప్రస్తావించి వెంటనే పూడిక కార్యక్రమం మొదలు పెట్టాలని , ముఖ్యంగా ఎస్టి కాలనీ నందు అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ ను బాగుచేసి కల్వర్టు నిర్మించాలని కోరారు, వీటిపిఎస్ నుండి వచ్చే కాలుష్య నివారణకు చర్యలు తీసుకొని వారితో మాట్లాడి మొక్కలు నాటించి, హెల్త్ క్యాంప్స్ నిర్వహించాలని, హిందూ స్మశాన వాటిక వద్ద చెత్తను వేయకుండా చర్యలు తీసుకోవాలని, ఎర్ర బ్రిడ్జి వద్ద ఊరు లోపలకి వచ్చే మార్గంలో సైన్ బోర్డ్ లు నిర్మించాలని, హైవే లో లైట్లు వెలగక పోవడం వల్ల జరిగే ప్రమాదాలు కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్ళారు.. సానుకూలంగా స్పందించి కమిషనర్, వీటిలో ప్రతి ఒక్క దానిమీద త్వరలోనే చర్యలు తీసుకుంటాము అని చెప్పారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి నాని, యతిరాజుల ప్రవీణ్, రాగాల నాని, పగిడిపల్లి వెంకట్, దేవరకొండ చరణ్, చిట్టేలు కోటేశ్వరరావు, రామంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 28 ఏప్రిల్ 2022

అధికారులను ప్రశ్నించిన పాటంశెట్టి సూర్యచంద్ర

శతఘ్ని న్యూస్: జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో ఉన్న ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ కంపెనీ వారికి అచ్యుతాపురం గ్రామంలో నుండి ప్రభుత్వ అధికారులు పోలీసుల సహాయంతో దౌర్జన్యంగా 33కెవి ఎలక్ట్రికల్ స్తంభాలు వేసుకుంటూ వెళ్తున్నారు. దానికి ఊరి జనం అంతా ఆందోళన పడుతూ, వ్యతిరేకిస్తూ ఉండగా వారిని గోకవరం పోలీసు వారు అరెస్ట్ చేసి తీసుకెళ్లారు. ఈ విషయం పై 220కెవి సబ్ స్టేషన్ అధికారులతోను, కోరుకొండ ఎలక్ట్రికల్ ఏడిఈ తోను, గోకవరం ఎస్సై తోను మాట్లాడడమే కాకుండా 220కెవి సబ్ స్టేషన్ నుండి ఐఓసిఎల్ కంపెనీకి ఒక కిలోమీటరు కంటే తక్కువ దూరం ఉన్న దారిని వదిలేసి 3 కిలో మీటర్లు చుట్టూ తిరుగుతూ అచ్యుతాపురం గ్రామం మధ్యలో నుండి వెళ్ళే విధంగా తప్పుడు ఎస్టిమేషన్ వేసి ఇచ్చిన అధికారులు ఎవరు అని ప్రశ్నించిన జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర.

వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళల పై దాడులు ఎక్కువయ్యాయి: కీర్తన

శతఘ్ని న్యూస్: పద్మావతి నగరానికి చెందిన చంచయ్య అనే వ్యక్తి జిమ్ ట్రైనర్ గా ఉంటూ.. అక్కడ ట్రైనింగ్ కు వచ్చిన ఒక అమ్మాయిని ప్రేమిస్తున్నాను అంటూ వేధిస్తూ.. రెండు మూడు సార్లు కొట్టే ప్రయత్నం చేశాడు. ఎవరికైనా చెబితే నీ మీద దాడి చేస్తానంటూ బెదిరిస్తూ.. వేదించే వాడు.. చివరికి మంగళ వారం రాత్రి ఆ అమ్మాయి తమ్ముడిని చంపడం జరిగింది. ఇంత వరకూ ఎవరికీ ఎందుకు చెప్పలేదని ఆ అమ్మాయిని అడుగగా.. మమ్మల్ని బెదిరిస్తూ ఉన్నాడు అందుకే కంప్లైంట్ లేక పోయాం అని చెప్పింది. ఇప్పటికైనా తిరుపతి మెమ్మెల్యే కావచ్చు అతని కొడుకు కావచ్చు.. స్పందించి ఆ కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలి. అలాగే నేరస్తుడికి శిక్ష పడేలా చేయాలని తిరుపతి జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కీర్తన డిమాండ్ చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళల పై దాడులు ఎక్కువయ్యాయని ఎద్దేవా చేశారు.

ఆంధ్ర రాష్ట్రంలో మంట కలుస్తున్న మానవత్వం: దారం అనిత

శతఘ్ని న్యూస్: మదనపల్లె, ఆంధ్ర రాష్ట్రంలో హాస్పిటల్స్ లో అంబులెన్స్ మాఫియా ఉందన్న విషయం మీకు తెలుసా కుమారుడు చనిపోయిన పుట్టెడు దుఃఖంలో ఉన్న ఒక అభాగిని తో అమానవీయంగా వ్యవహరించారు వేల రూపాయలు చార్జీ భరించలేనని మొత్తుకున్నా కనికరించలేదు అతని యజమాని హాస్పిటల్ కి 5 వేల రూపాయలకు ఆంబులెన్స్ మాట్లాడి పంపితే రుయా ఆసుపత్రి ఆంబులెన్స్ మాఫియా అడ్డుకున్నారు. చేసేది లేక కుమారుని మృతదేహాన్ని భుజంపై వేసుకుని ద్విచక్రవాహనంపై బయల్దేరాల్సి వచ్చింది. ఈ సంఘటన ఆంధ్ర రాష్ట్రంలో తిరుపతి రుయా హాస్పిటల్ లో జరగడం యావత్ రాష్ట్రాన్ని కలిచివేసింది ...ఏమాత్రం అనుభవం లేని తక్కువ వయసులో ఉన్న వారికి మంత్రి పదవులు ఇస్తే రాష్ట్రంలో పరిస్థితి ఇలాగే ఉంటుంది వెంటనే స్పందించి ఆ ఘటనపై సమగ్ర విచారణ జరిపి అదేవిధంగా వైద్య విద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని రాత్రి సమయాల్లో కూడా సామాన్యులకు అందుబాటులో ఉండేలా ఆంబులెన్స్లు నడిపేలా చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరపున కోరుతున్నామని జనసేన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత అన్నారు.

విలువలు లేని అనైతిక మంత్రులు సమాధానం చెప్పాలని జనసేన డిమాండ్

శతఘ్ని న్యూస్: పాడేరు, జి.మాడుగుల మండలం జనసేనపార్టీ ప్రధాన అధ్యక్షులు మసాడి భీమన్న మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ అనిశ్చితి ప్రజలు గమనిస్తూనే వున్నారు. పాలక వర్గాలు నైతిక విలువలు మరిచి తమదైన శైలిలో వ్యక్తి గత విమర్శలకు పదును పెట్టారు. రాజకీయాలు బహుశా చరిత్ర పరిశీలన చేసి చూస్తే ఇంతగా ఎప్పుడు దిగజారి పోలేదు. ఈ దిగజారుడుతనాన్ని వైసీపీ మంత్రులు యొక్క విలువలకు నిదర్శనం. రాష్ట్రంలో రాజధాని లేదు, ఒక వైపు సంక్షోభం ముంచుకొచ్చే పరిస్థితి, పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు, ఆడపిల్లల పై అత్యాచారాలు, గుళ్ళు గోపురాలు ధ్వంసం, నిరుద్యోగ సమస్యలు, వీటి కోసం ఆలోచన చేయని ప్రభుత్వం కేవలం మా అధినేత పవన్ కళ్యాణ్ ని తిట్టడానికే ఇంత ప్రాధాన్యత ఇవ్వడం దేనికి సంకేతం? ప్రజల ఆలోచన తీరు పక్కదారి మళ్లింపు పై ఆలోచనలు చేయడం. ఇదంతా ప్రజలు ఇట్టే నమ్మేస్తారనుకునే భ్రమలో ఉన్నారు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. రవాణా చార్జీల భారం, విద్యుత్ చార్జీల భారం, సామాన్యులకు దిక్కుతోచని పరిస్థితి ఇలా చెప్పుకుంటూ పోతే అరాచక పాలనకు మీకు మించిన ప్రభుత్వమేది లేదేమో జగన్ మోహన్ రెడ్డి. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని నిజాయితీగా పోరాడే పవన్ కళ్యాణ్ ని, జనసేన పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని తెలిపారు. ప్రధాన కార్యదర్శి గొంది మురళి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆధునిక బానిసత్వానికి గురయ్యారని వైస్సార్సీపీని గెలిపించి తమ గొయ్యి తామే తీసుకున్నారని ప్రజా పాలనపై దృష్టి పెట్టకుండా సమస్యలపై స్పందించే మా నాయకుడిని వ్యక్తిగత దుర్భాషలు మాట్లాడటం తగదని, ఏ అధికార, ప్రతి పక్షాల్లో లేకున్నా కూడా కౌలు రైతులకు తనదైన సహాయం చేస్తుంటే ప్రభుత్వం జీర్ణించుకోలేక ఈ విమర్శలు చేస్తోందని విమర్శించారు. జనసైనికులు రమేష్ మాట్లాడుతూ ఇవాళ దేశము మొత్తం ఆంధ్రప్రదేశ్ పరిస్థితి చూస్తోంది నేరస్తులకు, విలువలు లేని నాయకులకు చట్టసభల్లో పంపిస్తే వారు దోచుకోవడము కాకుండా ఏమి చేస్తారు? రాష్ట్రాన్ని దివాళా తీసేయ్యడమే వీరి ప్రధాన అజెండాగా పెట్టుకున్నారని, ప్రజలను పాలించే కనీస అర్హత లేని వ్యక్తులకు అధికారం కట్టబెడితే పరిస్థితి ఇలాగే ఉంటుందని, ఆ ప్రభావం మా లాంటి ఆదివాసీ ప్రాంతాల్లో మరింత దయనీయంగా ఉంటుందని ఇప్పటికైనా గిరిజనులు మేల్కొని నిజాయితీ రాజకీయాలు చేసే జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కి తోడుండాలని ప్రజా సంక్షేమం పేరిట ప్రజా సంక్షోభం సృష్టించే నవరంధ్రాలు సృష్టించి రాష్ట్రాన్ని నీరుగార్చేరని, ఇక భవిష్యత్ తరాలకు ఏమి ఇస్తారని, తిరుపతిలో రుయా ఘటన చూడండి మరి అలాంటప్పుడు ఈ అంబులెన్సుల వ్యవస్థ ఎందుకు వీటికి సమాధానం సీబీఐ దత్తపుత్రుడు, వారి పెంపుడు జాగిలాలు గుడివాడ అమర్నాథ్, అంబటి రాంబాబు వంటి విలువలు లేని అనైతిక మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ బహుశా వైస్సార్సీపీ ప్రభుత్వం ఎవరికైతే ఎక్కువ వ్యక్తిగత తిట్లు, బూతు భాష వస్తుందో వారికి మంత్రి పదవులు ఇస్తారేమోనంటూ దుయ్యబట్టారు.

త్వరలోనే ప్రతి మండల కమిటీ మరియు కార్యకర్తలు సమావేశం నిర్వహణ: పులి మల్లి కార్జునరావు

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీని సిద్ధాంతాలను నియోజకవర్గ స్థాయిలో ప్రతి గడప గడపకి తీసుకొనే వెళ్లే విధంగా ఒక వ్యూహాన్నిసిద్ధం చేసుకున్నానని,మండల కమిటీలను పరిశీలించి ప్రతి మండలంలో కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి యొక్క సమస్యలను, ఆ మండలంలోని సమస్యల్ని తెలుసుకొని సమస్యలు పరిష్కారం దిశగా జనసేన పార్టీని రూపాంతరం చేస్తానని కందుకూరు నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్ ఛార్జ్ పులి మల్లి కార్జునరావు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా ప్రతి ఒక్కరికి ఒకటే నేను తెలియజేస్తా.. పవన్ కళ్యాణ్ గారి భావజాలం నచ్చి పార్టీ లోకి వచ్చినవాడిని నాకు పార్టీ ఏ సూచనలు ఇస్తే నేను అలాగే చేస్తున్నాను.. కానీ కొంతమంది నేను నచ్చకనో.. మరియు ఇంకో కారణాల వల్ల గానీ నా గురుంచి తప్పుగా మాట్లాడితే నాకు ఒరిగేది ఏమి లేదు. నియోజకవర్గస్థాయిలో జనసైనికులు జోలీకి ఎవరు వచ్చినా అప్పుడు చెపుతాను మల్లికార్జున అంటే ఏమిటో.. ఎవరో.. ఉడత బెదిరింపులకు బయపడి పారిపోయే వ్యక్తి ని కాదు నేను. అంబేద్కర్ భావజాలంతో పెరిగిన వ్యక్తి ని. బయపడడం నాకు తెలియదు. జనసేన పార్టీ కోసం ఎలా పని చేయాలో అలా చేస్తున్నా.. జనసేన పార్టీని కందుకూరు నియోజకవర్గస్థాయిలో 100 శాతం పూర్తి స్థాయిలో బలోపేతం చేసి తీరుతాను. కొన్ని కొన్ని విషయాలు కొందిరిని బాధపెట్టి ఉండవచ్చు.. అవి త్వరలో క్లియర్ చేసి పార్టీని బలోపేతం చేస్తాను. పక్కన వాళ్ళ అలుసుగా మాట్లాడు కొనే అంత వ్యక్తి ని అయితే కాదని ప్రత్రికా ముఖంగా తెలియజేసారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

గురువారం, 28 ఏప్రిల్ 2022



జనసేనలో చేరిన మాజీ ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమ్ము ఆదినారాయణ

శతఘ్ని న్యూస్: ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన చీపురుపల్లి నియోజకవర్గానికి చెందిన జమ్ము ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బుధవారం ఉత్తరాంధ్ర జనసేన పార్టీ కార్యాలయంలో గౌరవనీయులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ సమక్షంలో, సుంకు వెంకటేశ్వరరావు అధ్వర్యంలో జనసేన పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చీపురుపల్లి నియోజకవర్గ నాలుగు మండలాల జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు కుటుంబాలకు మనోధైర్యాన్నిచ్చిన జనసేన

శతఘ్ని న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గం, ఇటీవల అప్పుల బారిన పడి చనిపోయిన కౌలు రైతు కుటుంబాలను పరామర్శించిన గోవిందు అంజిబాబు, అమరావతి మండల అధ్యక్షులు వాకా అఖిల్, జనరల్ సెక్రటరీ పసుపులేటి రాంబాబు, లింగాపురం నాయకులు సురేష్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

తొస్సీపూడి గ్రామ జనసేన యువత ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

శతఘ్ని న్యూస్: అనపర్తి నియోజకవర్గం, బిక్కవోలు మండలం, తొస్సీపూడి గ్రామంలో జనసేన యువత ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు మీద వెళ్లే వాహనదారులకు బుధవారం బట్టర్ మిల్క్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన యూత్ నాయకుడు తేతలి వెంక రెడ్డి, దుర్గా రెడ్డి, ఎస్.ఎన్.కే, రాకేష్, రాజు, గణేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ, విద్యుత్ చార్జీల మోత తగ్గించాలని ఉరవకొండ జనసేన ఆధ్వర్యంలో ర్యాలీ

శతఘ్ని న్యూస్: ఉరవకొండ, పేద, మధ్య తరగతి ప్రజల మీద ఆర్టీసీ, విద్యుత్ చార్జీల భారం మోపుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని "బాదుడే బాదుడు" అంటూ ఉరవకొండ జనసేనపార్టీ ఆధ్వర్యంలో టవర్ క్లాక్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి ఆ తర్వాత డిపో మేనేజర్ కు వినతి పత్రం అందచేయడం జరిగింది. పేద, మధ్య తరగతి రవాణా సాధనం ఆర్టీసీ బస్సు అని, ఇప్పుడు ఆర్టీసీ చార్జీలు పెరగటం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలపై తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు అని, ఆ రోజు ముఖ్యమంత్రి మాది ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని చెప్పి, ఆర్టీసీ ని ప్రభుత్వం లో విలీనం చేసుకుని ఈరోజు డీజల్ రేట్ పెరిగిందని డీజల్ సెస్ పేరుతో ఆర్టీసి ఛార్జీలు పెంచడం న్యాయమా అని తెలిపారు, పేద, మధ్యతరగతి ప్రజల కోసం డీజిల్ సబ్సిడీని ప్రభుత్వమే భరించి ఆర్టీసి చార్జీలు తగ్గించాలని లేని పక్షంలో ఉద్యమాన్ని గ్రామ స్థాయిలోకి తీసుకెళతామని తెలియజేశారు. పాదయాత్రలో, ఓదార్పు యాత్రలో అలాగే ఎన్నికల హామీలను తుంగలో తొక్కి ఈరోజు ఆస్తి పన్ను, చెత్త పన్ను, అలాగే నవరత్నలకు కూడా రకరకాల నిబంధనలు పెట్టి తూట్లు పొడుస్తూ ఎగ్గొట్టాలని ప్రయత్నాలు చేస్తున్నారు ఇదంతా మానుకోవాలని లేదంటే ప్రజావ్యతిరేకతను చవిచూడాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అజయ్ కుమార్, ఉరవకొండ మండల అధ్యక్షులు చంద్ర శేఖర్, వజ్రకరూరు మండల అధ్యక్షుడు కేశవ జనాల విడపనకల్లు మండలం అధ్యక్షుడు తలారి గోపాల్ కూడేరు మండల అధ్యక్షుడు నగేష్ మరియు గుడిసెల రాజేష్, అబ్దుల్లా, హరీష్ శంకర్ నాయక్, సూర్యనాయక్, రమేష్, దేవేంద్ర, భోగేష్, హుస్సేన్, మణికుమార్ విడపనకల్లు మండలం జనసైనికులు భద్ర, ప్రసాద్, రాజేష్, లోకేష్ సమర, ఎల్లప్ప, భీమ రాము, వజ్రకరూరు మండల జనసైనికులు సూర్యనారాయణ, రవి, జగదీశ్, జిలన్, రవి నాయక్, కుమార్ నాయక్, ఎం రవి నాయక్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి డైమండ్ బాబుకి లేదు

* జనసేన పార్టీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకట రత్తయ్య

శతఘ్ని న్యూస్: గుంటూరు సిటీ, వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ రాష్ట్రంలో రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధరలు లేక రైతులు, కౌలు రైతులు పండించిన పంట కొరకు చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకొని అండగా నిలుస్తున్న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని చూసి ఓర్చుకోలేక వైసిపి నాయకులు చేస్తున్న చౌకబారు విమర్శలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకట రత్తయ్య అన్నారు.

* పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి డైమండ్ బాబుకి లేదన్నారు.
* నిజాయితీపరుడైన పవన్ కళ్యాణ్ ని విమర్శించే ముందు సీఎం జగన్ కు తన డిప్యూటి మేయర్ పదవి కోసం డైమండ్ బాబు ఎంత ప్యాకేజీ ఇచ్చారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.
* సంవత్సరం తర్వాత తన డిప్యూటీ మేయర్ పదవి ఉంటుందో ఊడుతుందో తెలియని అయోమయంలో ఉన్న డైమండ్ బాబు కూడా పవన్ కళ్యాణ్ మీద అవాకులు చవాకులు పేల్చడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ నాయకులు ఇప్పటికైనా పసలేని ఆరోపణలను ఆపి ఈ రాష్ట్రం అప్పులు ఆంధ్రప్రదేశ్ కాకుండా వీలైనంత త్వరగా ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని వెంకట రత్తయ్య అన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



గురువారం, 28 ఏప్రిల్ 2022

నిడదవోలు మండలంలో జనసేన ప్రెస్ మీట్

శతఘ్ని న్యూస్: నిడదవోలు నియోకవర్గం నిడదవోలు మండలంలో ప్రెస్ మీట్ స్థానిక అధికార పార్టీ వారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని ఉద్దేశించి మాట్లాడిన మాటలకు గాను మేము ఈ రోజున ఈ కార్యక్రమం పెట్టడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పాలా వీరాస్వామి, మండల అధ్యక్షులు పోలిరెడ్డి వెంకటరత్నం, ఎంపీటీసీ ఇంద్ర గౌడ్, గ్రంధి వెంకట్, శ్రీను పాల్గొన్నారు.

పార్టీ బలపడడం చూసి ఓర్చుకోలేక విమర్శలు చేస్తున్నారు

శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా రాజంపేట నందలూరు మండల జనసైనికుల ఆధ్వర్యంలో పత్రికా విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఇందులో జనసేన పార్టి రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర పాల్గొన్నారు. మీడియా మిత్రులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత వారంరోజులుగా కొత్త మంత్రి పదవులు తీసుకున్న మంత్రులు పరిపాలన పక్కన పెట్టి పవన్ కళ్యాణ్ ని తిట్టడమే పరిపాలనగా పెట్టుకున్నారు. రాష్ట్రములో ఈ ప్రభుత్వం వచ్చినప్పటినుంచి అభివృద్ధి ఏమాత్రం జరగలేదు. అలాగే నియోజకవర్గ సమస్యలు తీసుకుంటే మండలంలోని ఆల్విన్ కర్మాగారం అలాగే రైల్వే లోకోషేడ్ వాటి స్థానంలో యువతకి ఉపాది కలిగించే విధంగా చేస్తామని ఎన్నో హామీలు ఇచ్చారు. ఇంతవరుకు నెరవేర్చలేదు అలాగే ఈ మధ్యకాలంలో అందరికి తెలిసిన విషయమే అన్నమయ్య ప్రాజెక్ట్ ఆనకట్ట తెగిపోవడం వలన తోగురుపేట, మందపల్లి, పులపత్తూరు ఇంకా చిన్నపాటి గ్రామాలు ప్రజలు చాలా ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టం జరిగింది. దీనికి సంబందించి స్వయాన ముఖ్యమంత్రి గారే వచ్చి సందర్శించారు వారు ఇచ్చిన హామీలు ఇంతవరుకు పూర్తి స్థాయిలో నెరవేర్చలేదు. ఇలా నియోజకవర్గ స్థాయి సమస్యల గురించే పటించుకోడంలేదు ఇది సరిపోదు అనట్లు ఈ కొత్తమంత్రులు వారి శాఖల పనితీరు మరియు వారి శాఖల గురించి సరిగా అవగాహన లేదు కానీ వారికి పదవులు తీసుకునపుడు నుంచి పవన్ కళ్యాణ్ ని వ్యక్తిగత విమర్శలు చేయడమే సరిపొయిందని ఇక మీదటయినా వ్యక్తిగత విమర్శలు మానాలి అని లేని పక్షంలో ఘాటుగా సమాధానం చెప్తామని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్రంలో చనిపోయిన కౌలు రైతులకు 30 కోట్లతో మూడు వేల మందికి ఒక లక్ష చొప్పున చనిపోయిన కౌవులు రైతులకు ఆర్థిక సహాయం చేస్తూ ప్రజల్లో పార్టీ బలపడడం చూసి ఓర్చుకోలేకుండా పవన్ కళ్యాణ్ ని విమర్శలు చేస్తున్నారు. ఈ విషయంపైన జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ చట్టబద్ధంగానే పెళ్లి చేసుకున్నారని మీలాగా అక్రమాస్తులు అవినీతి చేసి జైలుకు వెళ్లలేదని వారు చేసిన విమర్శలపైన రాజంపేట నియోజకవర్గం నందలూరు జనసేన నాయకులు మరియు జనసేన పార్టి రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర ఘాటుగా సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు ఈశ్వరయ్య, కళ్యాణ్, సుబ్బయ్య, తిప్పాయపల్లి ప్రశాంత్, మంకు వెంకటేష్, జయరామ్, ఆవుల సాయి, ప్రకాష్, ఎద్దల నరసింహ, ఉపేంద్ర, గురివిగారి వాసు తదితరులు పాల్గున్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన పితాని బాలకృష్ణ

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, జనసేనపార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ముమ్మిడివరం జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జి పితాని బాలకృష్ణ కాట్రేనికోన మండలం గిడ్డి వారి పేటలో, గిడ్డి ఏడుకొండలు (ఏసిఎఫ్) సతీమణి విజయ కుమారి అకాలమరణం చెందిన వారి కుటుంబ సభ్యులను పితాని బాలకృష్ణ పరామర్శించాడం జరిగింది. అనతరం కాట్రేనికోన మండలం పల్లం గ్రామంలో అకాలమరణం చెందిన మల్లడి సత్యం కుటుంబ సభ్యులను పితాని బాలకృష్ణ పరామర్శించారు. వారి వెంట సంస్థని పాండురంగారావు, దూడల స్వామి, జక్కంశెట్టి బాలకృష్ణ, కడలి కొండ, పిల్లి గోపి, అమర సాయి, కాశిరెడ్డి మణికంఠ సంగాని ధర్మారావు, సంగని జను తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు బార్ అసోసియేషన్ ఎన్నికలలో దార్ల కనకలక్ష్మి

శతఘ్ని న్యూస్: గుంటూరు, ఉమెన్ రిప్రజెంటేటివ్ గా పోటీ చేయుచున్న జనసేన పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి, ఎదుటివారి ఆనందంలో తన ఆనందాన్ని వెతుక్కొని, వారి కష్ట సుఖాలకు తోడుగా ఉండాలని అందరికీ అందుబాటులో ఉండే. న్యాయ వృత్తిలో నీతి నిజాయితీలపై నిలబడి న్యాయవాదులందరి ప్రశంసలు పొందిన శ్రీమతి దార్ల కనకలక్ష్మి(బిఏ ఎల్.ఎల్.బి గోల్డ్ మెడలిస్ట్). గుంటూరు బార్ అసోసియేషన్ సభ్యులుగా ఉన్న అడ్వకెట్స్ అందరూ మద్దతు తెలిపి శ్రీమతి దార్ల కనక లక్ష్మీ కి ఓట్ వేసి గెలిపించవల్సినదిగా ఆమె కోరడం జరిగింది.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 28 ఏప్రిల్ 2022



పురపాలక కార్యాలయం వద్ద బల్లలు ఎందుకు తొలగించారు: ప్రతిపక్ష జనసేన నేత శ్రీను

శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం పురపాలక సంఘ సాధారణ సమావేశం చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పురపాలక ప్రతిపక్ష నేత, జనసేన 3వ వార్డు కౌన్సిలర్ యేడిద వెంకట సుబ్రహణ్యం(శ్రీను) మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం వద్ద కాంట్రాక్టర్లు కూర్చునేందుకు వేసిన బల్లలు ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ అవసరం లేని వ్యక్తులు అక్కడ చేరుతున్నారని అందుకు తీసేసామని తెలిపారు.
ఈ విషయంపై సీనియర్ కౌన్సిలర్ మట్టపర్తి నాగేంద్ర జోక్యం చేసుకుని ఆ బల్లల మీద కూర్చుని కాంట్రాక్టర్లు మద్యం బిర్యానీలు తింటున్నారని అందుకు తీసేసామని ఆయన అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు మున్సిపల్ ఆవరణలో జరగకుండా చూడాలే తప్ప బల్లలు తొలగించడం దారుణమని ప్రతిపక్ష జనసేననేత శ్రీను వాగ్వివాదానికి దిగారు. ఎట్టి పరిస్థితిలో బల్లలు పునరుద్ధరించే అవకాశమే లేదని నాగేంద్ర తేల్చి చెప్పారు. 17వార్డులో గోడ నిర్మాణానికి 8.40 లక్షలా..? అని ప్రతిపక్షనేత, జనసేన కౌన్సిలర్ యేడిదశ్రీను ఆశ్చర్యం వ్యక్తం చేసారు.

జనసేన పార్టీలో చేరిన ప్రముఖ వ్యాపార వేత్త రావూరి సురేష్

శతఘ్ని న్యూస్: కొప్పర్రు పంచాయతీ మాజీ వైస్ ప్రెసిడెంట్, ప్రముఖ వ్యాపార వేత్త రావూరి సురేష్ బొమ్మిడి నాయకర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.
ఈ సందర్భంగా రావూరి సురేష్ మాట్లాడుతూ.. జనసేన పార్టీ పట్ల రోజు రోజుకి ప్రజలలో నమ్మకం పెరుగుతుందని, 2024 లో పవన్ కళ్యాణ్ సీఎం కావటం తధ్యం అని, నరసాపురం నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం బొమ్మిడి నాయకర్ గారితో కలిసి కృషి చేస్తామని సురేష్ తెలియచేశారు.
ఎనో సేవా కార్యక్రమాల్లో చూరుగ్గా పాల్గునే రావూరి సురేష్ గారి లాంటి నాయకులు పార్టీ పట్ల ఆకర్షితులు కావటం చాలా మంచి పరిణామం అని బొమ్మిడి నాయకర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పత్తి రామకృష్ణ, పోలిశెట్టి నరేష్, పిప్పళ్ల సత్య శ్రీ , అందే నరేన్, ముక్కు తాతాజీ, పోలిశెట్టి వెంకటేశ్వర రావు, దారాబత్తుల హరి సాయిరాం, కొల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.

అరకు నియోజకవర్గ జనసేన క్షేత్రస్థాయి బలోపేత సమావేశం

శతఘ్ని న్యూస్: అరకు నియోజకవర్గం, ముంచింగిపుట్టు మండలంలో బుధవారం గంపరాయి జవహర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ జనసైనికుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గం నుంచి ముఖ్యమైన జనసైనికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్వరలోనే పార్టీలో మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్ లు భారీఎత్తున యువత, మహిళలు చేరబోతున్నారు అని తెలిపారు. జనసేన పార్టీని గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడానికి ఈ సమావేశం జరిగిందని తెలియజేసారు.